## స్వచ్ఛందంగా చేరికలు

● ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కోస్గి పట్టణంలోని 4వ, వార్డు సంపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 50మంది యువకులు కోస్గిలోని ఫామ్‌హౌజ్‌లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో రాజు, వెంకటయ్య, మొగులయ్య, లక్ష్మయ్య, అశోక్, అంజిలయ్య, కృష్ణయ్య, కుర్మయ్య, మల్లయ్య, గోపాలు, రాములుతోపాటు 50మంది ఉన్నారు. కార్యక్రమంలో గంగిరెడ్డి, శ్రీను, ఎర్రకష్టప్ప పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

కోస్గి పట్టణంలోని గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైందని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా సభకు హాజరై కొడంగల్ నియోజకవర్గానికి వరాల జల్లు కుర్పించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నేను ఇచ్చిన పిలుపుతో స్వచ్ఛందంగా వేలాదిగా తరలి వచ్చిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఏస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు.

## నేడు మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

కోస్గి, నవంబర్ 23 : ఎన్నికల ప్రచారంలో భాగంగా కోస్గి మండల కేంద్రంలో రాష్ట్ర గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సర్జ ఖాన్‌పేట్, తోగపూర్, నాచారం, చంద్రవంచ, కొత్తపల్లి, ముంగిమళ్ల, ముక్తిపాడ్ గ్రామంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్ర నిధులు హాజరై విజవవంతం చేయాలని కోరారు

## బీఆర్ఎస్‌తోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

● మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

దామరగిద్ద, నవంబర్ 23: మండంలోని కానుకుర్తి గ్రామంలో గురువారం ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్యెల్యే ఎర్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పిస్తోందని అన్నారు. మత్స్యకారుల సంఘాలకు అన్ని రకాలుగా సహాకారం అందిస్తోందని అన్నారు. ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం అన్ని విధాలుగా ఆదుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలుపుతూ కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశన్న, జిల్లా సీనియర్ నాయకులు సరాఫ్ నాగరాజు, పీఏసీసీఎస్ అధ్యక్షుడు పుట్టి ఆదప్ప, బాపన్‌పల్లి మాజీ సర్పంచ్ గవినోళ్ళ శ్రీనివాస్, నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల పరిశీలన

నారాయణపేట టౌన్, నవంబర్ 23: సింగారం చౌరస్తా దత్త బృందావన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్‌లో గురువారం నిర్వహించిన పేట నియోజకవర్గ బీయూసీయూ, వీవీప్యాట్ ప్రక్రియను కలెక్టర్ శ్రీహర్ష పరిశీలించారు. పేట నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 337 బ్యాలెట్ యూనిట్లు, 337 కంట్రోల్ యూనిట్లు, 378 వీవీ ప్యాట్‌లు, 28 టేబుల్స్‌ను ప్రతినిధుల సమక్షంలో కమీషనింగ్ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీవో రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకే..

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు




బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపడుతున్న అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో దామరగిద్ద మండలం చాకలోనిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా పట్టణంలోని 15వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు శివరాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరు స్వాగతిస్తున్నారని తెలిపారు.

ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకు వచ్చే ఇతర పార్టీలను ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. ప్రతి ఓటు ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఆలోచించి ఓటు వేయాలన్నారు. సంక్షేమ పాలనలో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి, కూతరు నందిరారెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 23: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి, కూతరు నందిరారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 12, 13 వార్డులలో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరాగా ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే సంక్షేమ పాలన అందుతుందన్నారు. నారాయణపేట జిల్లాగా ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా రూ.కోట్ల నిధులు మంజూరు చేయించి పట్టణం రూపురేఖలు మార్చరన్నారు. పట్టణంలో మౌళిక వసతులను కల్పించి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందని, కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు ఇక్కడే అందుతున్నాయన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం పట్టణం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి చూసి ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇతర పార్టీల మాటలు నమ్మి ప్రజలు మోసపోరాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. ఓటర్లు ఆలోచించి అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డిని గెలిపించి, పట్టణ అభివృద్ధిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నారాయణమ్మ, శిరీష, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాములు, కార్తీక్ పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



పేట పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, నవంబర్ 23: పట్టణంలోని 2, 3, 5, 7, 8, 9, 11, 14, 15, 18 తదితర వార్డులలో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. గడపగడపకు వెళ్లి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పట్టణంలో చేపట్టిన అభివృద్ధిని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. మాదిరి ఈవీఎంను చూయిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, పట్టణం మరింత అభివృద్ధి చెందాలన్న మరోసారి ఎమ్మెల్యేగా రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, మాజీ కౌన్సిలర్ బుల్లెట్‌రాజు, సీనియర్ నాయకులు జగదీశ్, శివరాం రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్, నవంబర్ 23:ప్రజ సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని నారాయణ జెడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖ రెడ్డి, ఎంపీపీ శ్రీకళ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పా టు అప్పంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ కుడ లేవని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమనికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వనికి కారుగుర్తుకు ఓటు వెసి గెలిపించాలని కోరారు.మండల కేంద్రంలో మైనార్టీలు ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వమించారు. కార్యాక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, సూజత ,మండల సివిల్‌సప్లై కమిటీ సబ్యులు రాజేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, బీఆర్ఎస్ నాయకులు హన్మిరెడ్డి, రామస్వామి,ఎల్. రాములు, రాజేశ్, కొండారెడ్డి,కస్నే లక్ష్మయ్య, జగదీశ్, కృష్ణయ్య, పుల్లయ్యగౌడ్, సుధకార్‌గౌడ్, రామన్‌గౌడ్, బాలకృష్ణ, హచ్.శ్రీనివాసులు,మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, గాదం మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



కోయిలకొండ మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### దామరగిద్దలో..

దామరగిద్ద, నవంబర్ 23: మండంలోని విఠలాపూర్, బాపన్‌పల్లి, ముస్తాపేట, ఉడ్మల్‌గిద్ద, కందెన్‌పల్లి, మద్దెల బీడు గ్రామాలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దామోదర్‌రెడ్డి, నాయకులు పరిశరామ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అశోక్‌గౌడ్, బోనప్ప,బిఆరెస్ మండల అధ్యక్షులు ఆశన్న, కెవిఎన్‌రెడ్డి, కన్కిరెడ్డి, క్యాపారం భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ నవంబర్ 23: కోయిలకొండ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాల ని సర్పంచ్ మొగులయ్య కోరారు.గురువారం మండలంలోని కేశ్వాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేశ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.